

నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి






మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం 26 మే 2024 పేజీలు 8


## పోచమ్మతల్లి జాతర...

**విచ్చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

గ్రామంలోని మండలంలోని ప్రజలందరూ సుఖశాంతులతో పాడిపంటలతో ఉండాలని పోచమ్మ తల్లిని కోరిన మంత్రి



పుల్కల్ మేజర్ న్యూస్; మండల పరిధిలోని కోడూరు గ్రామంలో పోచమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నాడు గ్రామంలోని మండలంలోని ప్రజలందరూ సుభిక్షంగా పాడి పంటలతో సుఖశాంతులతో ఉండాలని కోరినట్టు తెలిపారు అనంతరం ఆలయ కమిటీ వారు ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి, లక్ష్మారెడ్డి, గోవర్ధన్, అంజయ్య, బోయిని శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు ఉదయ్, ఎన్ఎస్యుఐ అధ్యక్షులు ఇమ్రాన్, యువజన సంఘాల అధ్యక్షుడు బోయిని దామోదర్, బీసీ సంఘాల అధ్యక్షుడు ఆత్మారి రవీందర్, మాజీ సర్పంచులు ప్రభాకర్, బాలరాజ్ , లక్ష్మణ్, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## కల్తీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు

- నకిలీ విత్తనాల కట్టడికి జాయింట్ టాస్క్ ఫోర్స్ బృందాలు.
- క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ.
- నకిలీ విత్తనాల విక్రయాలలో తరచూ కేసులు నమోదైతే పీడీ యాక్ట్ అమలు.
- అక్రమ రవాణా నియంత్రించేందుకు జిల్లా సరిహద్దులో నిఘా వ్యవస్థ పటిష్టం.

**సిపి అనురాధ**



వివరాలు 5లో

## సజావుగా ధాన్యం కొనుగోలు

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



వివరాలు 2లో


# మూడంచెల భద్రతా...

## భద్రత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

- స్ట్రాంగ్ రూమ్ లో ఉన్న ఈవీఎంల పై ప్రత్యేక నిఘా.
- కౌంటింగ్ సిబ్బందికి , పోలింగ్ ఏజెంట్స్ కి మార్గాలు వేరువేరు .
- ఆర్ఓ , జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ క్రాంతి వల్లూరు.

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; రుద్రారం గీతం యూనివర్సిటీ కళాశాలలో జూన్ 4న జరుగనున్న జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలోని భద్రత ఏర్పాట్ల మధ్య స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరిచిన ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ ల ను ఒక్కొక్కటిగా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి / జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం పరిశీలించారు. కేంద్రం వద్ద పోలీస్ భద్రతను, సీసీ కెమెరాల పనితీరును, కంట్రోల్ రూమ్ రికార్డు లను, పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణ ను, స్ట్రాంగ్ రూమ్ కంట్రోల్ రూమ్ రికార్డులను, కంట్రోల్ రూమ్ రికార్డు లను ఆమె పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద భద్రత కట్టుదిట్ట మైన ఏర్పాట్లను తో పాటు , నిరంతరం అప్రమత్తంగా ఉండాలని భద్రత సిబ్బంది కి సూచించారు.కౌంటింగ్ కేంద్రంలో







బారికేట్లు ఏర్పాట్లు పూర్తయ్యాయని ,కౌంటింగ్ సిబ్బందికి ,పోలింగ్ ఏజెంట్స్ కి వేరువేరు గా మార్గాలు సిద్ధం అయ్యాయని ఆర్ - బి , ఇంజనీరింగ్ అధికారులు జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి / జిల్లా కలెక్టర్ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో కంగ్టి తహసీల్దార్ విష్ణు సాగర్ , ఆర్ -బి డిప్యూటీ ఈ ఈ రవీందర్ , సెర్వేయర్ కోటేశ్వరావు, డి ఎస్ పి సత్తయ్య , సి ఐ నయాముద్దీన్ , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగును సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి**



వివరాలు 4లో

# సజావుగా ధాన్యం కొనుగోలు

## – జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; నర్సాపూర్ మండలం లోని రెడ్డిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం సందర్శించి ధాన్యం కొనుగోలు రికార్డులను పరిశీలించారు. ప్రస్తుతము రెడ్డిపల్లి కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముగింపు దశలో ఉన్నందున త్వరితగతిన కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు పూర్తి చేసి రైస్ మిల్లులకు ధాన్యం వెనువెంటనే తరలించాలని నిర్వహకులను ఆదేశించారు. ప్రస్తుతము వరిధాన్యం కొనుగోళ్ళు ముమ్మరముగా జరుగుచున్నవని గత యాసంగి సీజన్లో జిల్లాలో ఈరోజు నాటికి 1,51,609.960 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయటం జరిగింది .410 కొనుగోలు కేంద్రాలలో ఐదు (05) కొనుగోలు కేంద్రల లో మాత్రమే ధాన్యం కొనుగోలు పూర్తి చేసారు. కానీ ప్రస్తుతం జిల్లాలో మొత్తం 410 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2,40,908.080 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం 55,466 రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి రూ.382.43 కోట్లు చెల్లించడం జరిగిందని, 163 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యిందని తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో మిగిలి ఉన్న ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు పూర్తిచేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. గతంలో మెదక్ జిల్లా నుండి సిద్దిపేట జిల్లాకు 10,000 మెట్రిక్ టన్నులు, మహబూబ్ నగర్ జిల్లా కు 40,000 మెట్రిక్ టన్నులు ధాన్యం తరలింపుకు ఆర్డర్ వచ్చింది. దానితో పాటు ప్రస్తుతం జోగులాంబ గద్వాల్ కు 10,000 మెట్రిక్ టన్నుల ఆర్డర్ రావడం జరిగిందని తెలిపారు.పండించిన ప్రతి ధాన్యం గింజ ప్రభుత్వము కొనుగోలు చేస్తుంది, అకాల వర్షాలకు రైతులు కంగారు పడకండి, ప్రతి రైతు పండిచిన ప్రతీ ధాన్యం గింజ కొనుగోలు పూర్తి చేసే వరకు ప్రతి సెంటర్ కూడా పనిచేస్తుందన్నారు.కలెక్టర్ వెంట నర్సాపూర్ ఆర్డీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పూర్తిచేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ రమేష్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; జూన్ 10వ తేదీ లోపు అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో శనివారం విద్యాశాఖ అధికారులు,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిని ఆరా తీశారు. విద్యార్థులు మంచిగా చదువుకునేందుకు అనువుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పనకు మరమ్మత్తు పనులు చేపట్టినట్లు తెలిపారు. పాఠశాలలు పునఃప్రారంభం నాటికి ఒక్క పని పెండింగ్ లేకుండా అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి పాఠశాలల్లో కావలసిన మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలో విద్యుత్, మంచినీరు, మరుగుదొడ్లు, హ్యాండ్ వాష్ ప్లాట్ ఫామ్ వంటి మౌలిక వసతులుతో పాటు చిన్న, చిన్న మరమ్మత్తు పనులు సైతం పూర్తి చేయాలని అన్నారు. పాఠశాలల్లో మైదానాలను ఉపాధి హామీ పథకం నిధులతో చదును చేపట్టాలని అన్నారు. రానున్న హరితహారం లో పండ్ల మొక్కలు నాటేందుకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మరమ్మతులు పూర్తి కాగానే వైట్ వాష్ వేయించాలన్నారు. పాఠశాలల్లో జరుగుతున్న పనుల ఫోటోలు పనులు ప్రారంభించడానికి ముందు, పనులు జరుగుతున్న సమయంలోను, పనులు పూర్తి అయిన తరువాత మూడు రకాల ఫోటోలను భద్రపరచాలని ఆయన పేర్కొన్నారు. జరుగుతున్న పనులకు ఎక్కడైనా ఆటంకాలు కలిగిస్తే తక్షణం ఎంపిడిఓలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్యలు అలాగే కొనసాగితే తదుపరి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. బిల్లుల చెల్లింపులు జరిగిన ప్రతి పైసా లెక్కలు పక్కాగా ఉండాలని చెల్లింపు వివరాలను రిజిస్టర్ లో నమోదులు చేయాలన్నారు. ఇంకను చేపట్టాల్సిన పనులుంటే ప్రతిపాదనలు పంపాలని పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాధా కిషన్ , జిల్లా సైన్స్ అధికారి రాజి రెడ్డి,పంచాయతీ రాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను పూర్తి చేయాలి

## – సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



పటాన్ చెరు మేజర్ న్యూస్ ; అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపడుతున్న పనులను ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. శనివారం పటాన్ చెరు మండలం, పాశమైలారం గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల, సంగారెడ్డి మండలం, రాజంపేట లోని ఉర్దూ మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రాంగణాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా చేపడుతున్న పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..అమ్మ ఆదర్శ పాఠశాల కింద వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలల ఆవరణలో చేపట్టిన పనులను పరిశీలిస్తూ మొదటి ప్రాధాన్యతగా మౌలిక సౌకర్యాలు అయిన మంచి నేటి సౌకర్యం, టాయిలెట్స్ మరమ్మత్తులు, విద్యుత్తు పనులను చేపట్టాలన్నారు. పాఠశాలల్లో చేపట్టవలసిన పనులను మంజూరు అయిన నిధుల ద్వారా పక్కగా పనులు చేపట్టాలని ఆమె తెలిపారు. చేపడుతున్న పనులన్నీ నాణ్యతగా ప్రమాణాలు కలిగి ఉండాలని అన్నారు. పాఠశాలల్లో చేపడుతున్న పనులన్నింటిని ఎప్పటికప్పుడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షిస్తూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలనీ విద్యాశాఖ, ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఇంజినీరింగ్ విభాగ అధికారులు డీఈ రామ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ఏంఈఓలు వెంకటరత్నం, వెంకట నర్సింహులు, హెచ్ఏం లింబాజీ, ఇంజినీరింగ్ శాఖాధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాల తెరిసేలోపు విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు తయారు చేసి అందించాలి

## –జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక పాపన్నపేట మండలం లోని యూసఫ్ పేట లో మహిళ స్వశక్తి సంఘం ఆధ్వర్యంలో లో నిర్వహిస్తున్న కుట్టు మిషన్ కేంద్రాన్ని సందర్శించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు తయారు చేసే అందించాలని పాఠశాల పున ప్రారంభం అయ్యే లోపు ఏకరూప దుస్తులు తయారు చేసే పాఠశాల ప్రారంభం ఆయన తర్వాత విద్యార్థులకు అందించాలన్నారు. జిల్లా లో ఏకరూప దుస్తులు 78,000 లు లక్ష్యంగా మహిళ స్వశక్తి సంఘాలు 70 కేంద్రాల్లో కుట్టు పని నడుస్తుందాన్నారు. త్వరలో లక్ష్యాన్ని పూర్తి చేసి తగిన సమయానికి విద్యార్థులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా తాసిల్దార్ లక్ష్మణ్ బాబు ఆర్ఐ నాగరాజు సంబంధిత స్వశక్తి మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో జీలుగు కొరత

**రైతుల సమస్యలు పట్టించుకోని అధికారులు**
**రైతులు రైతు ఆగ్రోస్**
**రోజు వెళ్లి నానా ఇబ్బందులు పడుతున్నారు**

తూప్రాన్ మేజర్ న్యూస్ ఔ తూప్రాన్ మండలం కేంద్రంలోని రెండు రైతు ఆగ్రోస్ ఉన్నప్పటికీ సరైన సమయానికి జీలుగు పంపిణీ చేయడంలో నానా ఇబ్బందులు పడుతున్న రైతులు ఇప్పటికైనా రైతుల సమస్యలు తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికారులు స్పందించి ప్రతి మండలానికి రావలసిన జీలుగు బస్తాలను త్వరగా పంపిణీ చేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు, ఈ సందర్భంగా ఈవో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ తూప్రాన్ మండలానికి రావాల్సిన జీలుగు బస్తాలు రాలేదని కేవలం 472 జీలుగు బస్తాలు మాత్రమే మండలానికి వచ్చాయని ఆయన తెలిపారు, ఇంకా రావాల్సిన జీలుగు బస్తాలు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి కొన్ని మండలాలలో మాత్రం ఇప్పటికీ ఒక జీలుగు బస్తా కూడా రాలేదని కొన్ని మండలానికి వచ్చినట్లు మండల వ్యవసాయ అధికారి గంగ మల్లు తెలిపారు, గత ప్రభుత్వంలో అధికారులు సకాలంలో రైతులకు ఇబ్బందులు పడకుండా ఇచ్చేవారని ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు అందుబాటులోకి తేవాలని రైతులు కోరుతున్నారు ,

## నీలం మధును మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించిన పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : మెదక్ పార్లమెంట్ ఎన్నికల అనంతరం సదాశివపేటకు చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు చిట్కూల్ గ్రామంలోని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును తన క్యాంప్ ఆఫీసులో కలిసి వారిని శాలువాతో ఘనంగా సన్మానించి వారికి పుష్ప గుచ్చాన్ని అందించి అడ్వాన్స్ కంగ్రాట్యులేషన్స్ తెలియ జేశారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి పులిమామిడి రాజు మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ ఎన్నికల అనంతరం ఫలితాల సర్వేలో భాగంగా మెదక్ ప్రజలు ఒక బి.సి బిడ్డకు పట్టం గడుతున్నారని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. మెదక్ లోకసభ ఎన్నిక అనేది బీజేపీకి మరియు కాంగ్రెస్ కు మధ్యన పోటీ ఉండబోతుందని తెలిపారు. తెలంగాణలో మోదీ చర్మా ఉన్నప్పట్టికి రాష్టంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నందువలన మెదక్ పార్లమెంట్ ప్రజలు మాత్రం కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన బి.సి బిడ్డ నీలం మధుకు పట్టం కట్టబోతున్నారని పత్రిక ముఖంగా తెలియజేశారు. ఈ విజయానికి కృషి చేసినటువంటి అతిరథ మహారధులకు, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట పట్టణానికి చెందిన కోహిర్ రఘునాథ్ రావు, నల్ల శంకర్, నల్ల సుధాకర్, ఎన్ శంకర్, పట్నం మురళి మోహన్, సున్నం కృష్ణ, తాలేల్మా రాము, సోమశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో కనీస వసతులపై ఆరా తీసిన జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పాఠశాలలు పునః ప్రారంభం అయ్యేలోగా విద్యార్థులకు అందించేలా ఏకరూప దుస్తులను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డితో కలిసి కొండపాక మండలంలోని బందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల, ననీగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన పాఠశాల భవనాలు, విద్యుత్తు, త్రాగునీరు, మరుగుదొడ్లు, ప్రహరీ గోడల మైనర్ రిపేర్ పనులను పరిశీలించారు. అనంతరం సిద్దిపేట అర్బన్ మండలంలోని మిట్టపల్లిలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ లను కుట్టేందుకు చేస్తున్న క్లాత్ ల కటింగ్ ను డిఆర్డిఓ పిడి జయదేవ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలలో భవనాలు, త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ తదితర వసతులు సౌకర్యవంతంగా ఉంటేనే విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి పెడతారని ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన అన్ని రకాల మైనర్ రిపేర్లను చేపట్టి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు చేపట్టిన పనులతో పాటు అదనంగా ఇంకా ఏమైనా మైనర్ వర్క్స్ పెండింగ్లో ఉంటే అనుమతి తీసుకొని చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, ఆయా మండలాల ఎంఈఓ లు, ఇంజనీరింగ్ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలి



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు స్వాతి సుభాష్ కిరణ్ లు రైతులకు అవగాహన కల్పించారు.. శనివారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని బుజ్రాన్ పల్లి.. జి వెంకటాపూర్.. దానం పల్లి శివాయపల్లి ఆరేపల్లి చిలపల్లి తదితర గ్రామాలలో విత్తనాల కొనుగోలుపై రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఏ ఈ ఓ లు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా దుకాణాలలో ఎమ్మార్పీ రేట్లకే విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు.. వ్యవసాయ శాఖ అధికృత దుకాణాలలో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని రైతులకు తదితర అంశాల గురించి వివరించారు.. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు...

## గ్రామపంచాయతీ ఆస్తులను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు

**మెదక్ జిల్లా డిపిఓ యాదయ్య**



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : మెదక్ జిల్లాలోని గ్రామపంచాయతీ ఆస్తులను పరిరక్షించేందుకు .. నిర్వహణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మెదక్ జిల్లా డిపిఓ యాదయ్య పేర్కొన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట లోని గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న నర్సరీ వైకుంఠధామం. డంపు యాడు క్రీడా ప్రాంగణం పల్లె ప్రకృతి వనాల పనుల నిర్వహణ పనులను ఆయన పరిశీలించారు.. గ్రామాలలో గ్రామపంచాయతీలు ఆధ్వర్యంలో నడుస్తున్న పనులను ఎలా నిర్వహిస్తున్నారు అని పరిశీలించారు.. పరిశీలన నివేదికను రాష్ట స్థాయి అధికారులకు పంపించినట్లు ఆయన వివరించారు... మండల స్థాయిలో ఎంపీఓ లు .. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు పనులను పరిశీలించాలన్నారు.. ఆయన వెంట పేట ఇన్చార్జి ఎం పి ఓ వేంకట్ రాములు.. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన కుస్తీ పోటీలు



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ :. పెద్ద శంకరంపేట మండల పరిధిలోని చిలపల్లి గ్రామంలో కొనసాగుతున్న దుర్గమ్మ తల్లి జాతర పురస్కరించుకొని శనివారం నిర్వహించిన కుస్తీ పోటీలు ప్రేక్షకులను అలరించాయి పెద్ద శంకరంపేట ప్రాంతం నుండి గాక ఇతర ప్రాంతాల నుండి మల్లయోధులు ఈ కుస్తీ పోటీలలో పాల్గొన్నారు.. చిన్నారులు యువకులు అధిక సంఖ్యలో కుస్తీ పోటీలో పాల్గొని బహుమతులను గెలుచుకున్నారు.. చిరాపల్లిలోని దుర్గమ్మ తల్లి అమ్మవారికి భక్తులు ఉదయం నుండి ప్రత్యేక పూజలు చేశారు.. కుస్తీ పోటీలను తిలకించడానికి చిలపల్లి గ్రామం తో పాటు పెద్ద శంకరంపేట మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు.. పరిసర గ్రామాల ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో చిలపల్లి గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనాపూర్ ఇమాంపూర్ గ్రామాలలో రైతులకు అవగాహన

**లైసెన్సు లేనివిత్తనాల దుకాణంలో కొనుగోలు**
**విత్తనాలు కొనకూడదు విషయంలో జాగ్రత్త పడాలి రైతులు తెలిపారు,**
**ఏ ఈ ఓ సంతోష్ కుమార్**



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం ఇమాంపూర్ ఘన పూర్ శనివారం రైతులకు గ్రామాలలో అవగాహన గ్రామాలలో విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు పైన తూప్రాన్ ఏఈఓ సంతోష్ కుమార్ అవగాహన సదస్సు నిర్వహించడం నిర్వహించారు. రైతులకు ఈ సందర్భంగా ఏఈఓ సంతోష్ కుమార్ మాట్లాడుతూ లూజుగా ఉన్న సంచులలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయవద్దని నకిలీ విత్తనాలు తీసుకోకుండా జాగ్రత్త పడాలని రైతులకు సూచించారు, రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుండి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలి. విత్తన ప్యాకెట్ మరియు బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలి. రైతులు లైసెన్సు ఉన్న వ్యాపారస్తుల వద్దనే విత్తనాలు ,ఎరువులు కొనుగోలు చేయాలని రైతులకు తెలిపారు,

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన పేట తాసిల్దార్



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని రామోజీ పల్లి వీరోజిపల్లి కొత్తపేట్ పెద్ద శంకరంపేట తదితర గ్రామాలలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం పేట మండల తాసిల్దార్ గ్రేసీ బాయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు... ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ధాన్యాన్ని తొందరగా తరలించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శరణప్ప సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు..

# ఇసుక అక్రమ రవాణా చేస్తున్న టిప్పర్ను పట్టుకున్న పోలీసులు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్ధిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ రహదారి నర్సాపూర్ చౌరస్తా వద్ద టిప్పర్ నెంబర్ టి ఎస్ 30 టి ఎ -4562 గలదాని యజమాని గడీల కనకయ్య, డ్రైవర్ దున్నపోతుల భాస్కర్, ఇరువురు కలసి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారంపై శనివారం రోజున సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది సిద్దిపేట టూ టౌన్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667445 ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగును సమర్థవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ ను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ మను చౌదరి ఎన్నికల అధికారులను ఆదేశించారు. జిల్లాలోని చేర్యాల, కొమురవెల్లి, దూల్మిట్ట, మద్దూరు మండలాలలో ఈనెల 27న జరగనున్న నల్గొండ-ఖమ్మం- వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బై ఎలక్షన్ పోలింగ్ విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు అసిస్టెంట్ సెట్టింగ్ అధికారులు అధర్ పోలింగ్ అధికారులు మరియు మైక్రో



అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం శనివారం కలెక్టరేట్లో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ బై ఎలక్షన్స్ కు బ్యాలెట్ బాక్స్ లను ఉపయోగించడం జరుగుతుందని పోలింగ్ ప్రారంభించే ముందు పోలింగ్ ఏజెంట్లకు ఖాళీ బ్యాలెట్ బాక్స్ లను చూయించి పోలింగ్ ను ప్రారంభించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఓటింగ్ విధానం పై కరపత్రాల ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు. 52 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున ఓటర్లు బ్యాలెట్ పేపర్ ను చూసేందుకు సమయాన్ని ఇవ్వాలని అన్నారు. మైక్రో అబ్జర్వర్స ఓటింగ్ సరళిని క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. జిల్లాలోని ఎమ్మెల్సీ బై ఎలక్షన్స్ నిర్వహించే కొమరవెల్లి, చేర్యాల మద్దూరు, దుల్ మిట్ట మండలాల్లో మొత్తం 4659 మంది పట్టభద్ర ఓటర్లు ఉన్నారు. వారిలో 3122 పురుషులు మరియు 1557 మంది మహిళలు ఉన్నారు. ఈ నెల 26 న ఉదయం 8 గంటలకు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ద్వారా ఎన్నికల అధికారులు బ్యాలెట్ బాక్స్ లను మరియు బ్యాలెట్ పేపర్లను పోలీసుల బందోబస్తు మధ్య ఆయా పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్ళనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటిన కానిస్టేబుల్ కరుణాకర్



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా పరిధిలోని సీతారాం పల్లికి చెందిన వ్యక్తి ములుగు ఆర్.వి.యం ఆసుపత్రిలో శనివారం రోజున చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో బి నెగిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రులు ద్వారా సమాచారం తెలుసుకున్న గజ్వేల్ ఏసిపి ఆఫీస్ కానిస్టేబుల్ కరుణాకర్ వెంటనే స్పందించి ములుగు ఆర్ వి ఎం ఆసుపత్రికి వెళ్లి బ్లడ్ డొనేట్ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న ఆమె యొక్క కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంవత్సరం ఈరోజు వరకు ఆసుపత్రిలో చికిత్స అత్యవసర పరిస్థితుల్లో పొందుతున్న వ్యక్తులకు, పోలీస్ అధికారులు సిబ్బంది కలసి 79 మంది రక్తదానం చేయడం జరిగిందన్నారు.

# బొల్లారంలో కుడికుంటను సందర్శించిన అధికారులు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని స్థానికుల ఫిర్యాదు మేరకు మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు సర్వే నంబర్132 కుడి కుంటా మ్యాప్ ను పరిశీలించిన రెవెన్యూ,ఇరిగేషన్,టౌన్ ప్లానింగ్ అధికారులు ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారులు టి పి ఓ పవన్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆర్ ఐ జయప్రకాశ్ నారాయణ, ఇరిగేషన్ ఏఈ దిలీప్, సర్వేయర్ రామ్ బద్రం, టౌన్ ప్లానింగ్ సిబ్బంది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాల కొనుగోలు పై రైతులకు అవగాహన



మద్దూర్/మేజర్ న్యూస్ : వర్షాకాలం విత్తనాలు కొనుగోలు చేసే ముందు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఏవో రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా శనివారం మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో విత్తనాల కొనుగోలు పై రైతులకు ఏవో రామకృష్ణ అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం విత్తనాలు కొనుగోలు చేసే ముందు రైతులు ముఖ్యంగా లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన వెంటనే బిల్లు రసీదులు తీసుకోవాలన్నారు. విత్తన ప్యాకెట్లను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని విత్తన ప్యాకెట్ మీద తయారైన తేదీ కాలం ముగిసిన తేదీ తప్పకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. పత్తి విత్తన ప్యాకెట్ మీద జి ఈ ఏసి నెంబర్ ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఏ ఒక్క రైతు కూడా విడి విత్తనాలు లూజ్ విత్తనాలు కొనుగోలు చేయకూడదని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అఖిల్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలిపించాలి



మద్దూర్/మేజర్ న్యూస్ : నేడు జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి పట్టభద్రులు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల సీనియర్ నాయకులు ఇట్టబోయిన కనకచంద్రం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అని ఈ ఎన్నికల్లో పట్టభద్రులు తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి గెలిపిస్తే చట్టసభల్లో పట్టభద్రుల సమస్యల పట్ల ప్రశ్నించే గొంతుకు అవుతారని అన్నారు.

# నేడు మున్సిపాలిటీ పారిశ్రామిక వాడలో విద్యుత్ సరఫరాలో అంతరాయం




జిన్నారం మేజర్ న్యూస్: బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో నేడు ఉదయం 7:00 గంటల నుంచి 8:30 వరకు సబ్ స్టేషన్ 4 పరిధిలోని పారిశ్రామిక వాడలో ఏరియ లోని 11కే వి లైన్ల పై చెట్ల కొమ్మలు తొలగించనున్న నేపథ్యంలో మెయింటెనెన్స్ కొరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఇందుకు వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఏడిఈ అశోక్ రావు శనివారం ఒక ప్రకటనలో కోరారు.

# ఘనంగా స్వేరోస్ విక్టరీ డే వేడుకలు



బెజ్జంకి,సూర్యన్యూస్: స్వేరోస్ నెట్వర్క్ సేవలు ప్రారంభించి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వేరోస్ నెట్వర్క్ జిల్లా అధ్యక్షులు ఉప్పులేటి బాబు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,పోలీస్ స్టేషన్ సిబ్బంది మధ్య శనివారం స్వేరోస్ విక్టరీ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వేరోస్ సభ్యులు పదవ తరగతి ఫలితాలలో ప్రతిభ చూపిన విద్యార్థులను సన్మానించి వారికి సుప్రీం స్వేరో, జ్ఞానయోధ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జీవిత చరిత్ర పుస్తకాలను అందించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో స్వేరోస్ రాష్ట్ర కార్యవర్గం సభ్యులు బొర్ర సురేష్ కుమార్,జిల్లా నాయకులు చిలుముల మోహన్,మంకాళి భూపేందర్, ఉప్పులేటి శ్రీనివాస్,బెజ్జంకి శ్రీనివాస్,బోనగిరి రాఘవ, నవనీత్ కుమార్,సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు జనుము విత్తనాలు పంపిణీ చేసిన ఏవో అభినాష్ వర్మ

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల పరిధిలోని మహిభత్ పూర్ గ్రామంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం నుండి శనివారం నాడు వివిధ గ్రామాల రైతులకు జనుము విత్తనాలు పంపిణీ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి అబినాస్ వర్మ తెలిపారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆసక్తి గల రైతులు ఆధార్ కార్డు పట్టా పాస్ బుక్ జిరాక్స్ తీసుకురావాలి అని తెలిపారు ఒక్క బ్యాగు 40 పార్టీ కేజీల ధర ఒక్క వెయ్యి 1448 రూపాయలు ఉన్నది అన్నారు రైతులు సద్వినియం చేసుకోవాలని ఆయన కోరారు ఈయొక్క కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ ఏవోలు రమేష్, శివకుమార్, మరియు క్రిష్ణ, లక్ష్మన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల విధి నిర్వహణలో అలసత్వం వహించరాదు

## హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్.



చేర్యాల/మేజర్ న్యూస్ : చేర్యాల సర్కిల్ పరిధిలోని చేర్యాల మద్దూరు కొమురవెల్లి దూళ్మిట్ట మండలాలలో ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ బై ఎలక్షన్ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందికి చేర్యాల పోలీస్ స్టేషన్ ఆవరణలో హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్ అవగాహన కల్పించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి సతీష్ మాట్లాడుతూ జిల్లా కమిషనర్ సి పి ఆదేశాల మేరకు చేర్యాల సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాలలో జరిగే ఎమ్మెల్సీ బై ఎలక్షన్ సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి డ్యూటీ టికెట్ తో పాటు ఎన్నికల ముందు రోజు ఎన్నికల రోజు విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందికి విధుల నిర్వహణపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఎన్నికల సామాగ్రి రక్షణ పూర్తి బాధ్యత రూట్ మొబైల్ అధికారులదని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు చూడాలన్నారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే అక్కడికి చేరుకొని సమస్యను పరిష్కరించాలని సంబంధిత ఉన్నత పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. విధి నిర్వహణలో ఏ ఒక్క అధికారి అలసత్వం వహించకూడదన్నారు. ప్రజలు ప్రజా ప్రతినిధులు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఐదుగురు కానీ అంతకంటే ఎక్కువ మంది గుమి కూడా రాదని సూచించారు. ఈ సమావేశంలో చేర్యాల సీఐ ఎల్ శ్రీను, ఎస్సై దామోదర్, మద్దూర్ ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ, హుస్నాబాద్ ఎస్సై మహేష్, అక్కన్నపేట ఎస్సై వివేక్, కోహెడ ఎస్సై తిరుపతి, రూట్ మొబైల్ అధికారులు పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు

- నకిలీ విత్తనాల కట్టడికి జాయింట్ టాస్క్ ఫోర్స్ బృందాలు.
- క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ.
- నకిలీ విత్తనాల విక్రయాలలో తరచూ కేసులు నమోదైతే పీడీ యాక్ట్ అమలు.
- అక్రమ రవాణా నియంత్రించేందుకు జిల్లా సరిహద్దుల్లో నిఘా వ్యవస్థ పటిష్టం.

## సిపి అనురాధ



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : నకిలీ, కల్తీ విత్తనాల రవాణా, విక్రయాలను అరికట్టేందుకు వ్యవసాయ, విత్తన కార్పొరేషన్, పోలీసు బలగాలతో జాయింట్ టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని సిపి అనురాధ శనివారం రోజున పత్రికా ప్రకటన లో తెలిపారు. లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసిన, దుకాణాలలో, ఏజెంట్లు,మధ్యవర్తుల ముసుగులో ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయించిన తీవ్రమైన కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా నకిలీ విత్తనాల విక్రయాలలో గతంలో కేసులు నమోదైన వారిపై నిఘా వుంటుందన్నారు. తరచూ కేసులు నమోదైతే పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ప్రధానంగా గుర్తింపు పొందిన విత్తన దుకాణాల్లో విత్తనాలను కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. ఏ ప్రాంతంలోనైనా కచ్చితమైన కంపెనీ పేరు, బిల్లులు లేకుండా విడిగా విత్తనాలు విక్రయిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు కాని, మండల వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విత్తన డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలని, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నాసి రకం, నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు. టాస్క్ ఫోర్స్ బృందాలు జిల్లా పరిధిలోని విత్తన ఎరువుల దుకాణాలు, గోదాముల్లో తనిఖీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. నకిలీ విత్తనాల సమస్యలను నియంత్రించేందుకు ఇప్పటికే ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాలోకి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయడంతో పాటు సమాచారం వ్యవస్థను పటిష్టం చేసినట్లు తెలిపారు. దీనికి తోడు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమ రవాణా జరిగే ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్టు తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రైతులు విత్తనాల కొనుగోలు సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించి దుకాణాదారు నుంచి రశీదు తీసుకోవాలన్నారు. పట్టణాలలో, మండలల్లో టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతరం పర్యవేక్షణ వుంటుందని తెలియజేసారు. రైతు దేశానికి వెన్నెముక అని ఆరుగాలం కష్టించి దేశం కడుపు నింపే రైతులను మోసం చేస్తూ దళారులు కొంతమంది నకిలీ విత్తనాలు సరఫరా చేసి రైతులను అప్పుల అగాధంలోకి నెట్టబడుతున్నారని వారి కుటుంబాలను ఆర్థికంగా చిన్నాభిన్నం చేస్తున్న నకిలీ విత్తనాల సరఫరా, నాసిరకం ఎరువులు కొనుగోలు మరియు విక్రయాలపై మరింత కఠినంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో పోలీసు, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తూ పక్కా సమాచారంతో ఎవరైనా నకిలీ విత్తనాల సరఫరా, విక్రయాలు జరిపితే వారిపై దాడులు నిర్వహిస్తామని హెచ్చరించారు. రైతులు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు ధ్రువీకరించిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని, వ్యాపారస్తుల నుంచి తీసుకున్న బిల్లులు కూడా జాగ్రత్తగా ఉంచుకోవాలని రైతులకు సూచించారు. నకిలీ విత్తనాలను అరికట్టడానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను నియమించామని వారి ద్వారా మండలాల వారీగా వ్యవసాయ అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహిస్తామని తెలిపారు. నకిలీ విత్తనాలను పూర్తిస్థాయిలో నిర్మూలించడానికి ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేశామని తెలిపారు. నకిలీ విత్తనాలను, ఎరువులను, నాసిరకం పురుగుల మందులను ముందుగా గుర్తించడం అడ్డుకోవడం కట్టడి చేయడం, వారు ఎక్కడి నుండి సరఫరా చేస్తున్నారు ప్రైమరీ కాంటాక్ట్, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో పోలీసు అధికారులు వ్యవసాయ రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లాలో పట్టణాలలో గ్రామాలలో ఎవరైనా తక్కువ ధరకు పత్తి విత్తనాలు కానీ ఇంకా ఏమైనా విత్తనాలు కానీ ఇస్తామని మాయమాటలు చెప్పి విక్రయించడానికి వచ్చిన వారి వివరాలను వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని లేదా డయల్ 100, సిద్దిపేట కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ వాట్సాప్ నెంబర్ 8712667100, సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# రైతులకు అవగాహన సదస్సును నిర్వహించిన వ్యవసాయ విస్తరణ అధికారి

## ఆరేటి లోహిత్



అక్బర్ పేట / భూంపల్లి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జంగపల్లి గ్రామంలో శనివారం రోజున వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై వ్యవసాయ విస్తరణ అధికారి ఆరేటి లోహిత్ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరికొయ్యలను కాల్చకుండా నేలలోనే కలియదున్నాలని సూచించారు. అలాగే తర్వాత పంట దిగుబడి పెరగడమే కాకుండా నెలలోని పోషకాలు కోల్పోకుండా ఉంటుందన్నారు . అలాగే రైతులు కూడా వారు తీసుకునే విత్తనాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. విత్తనాలు తీసుకునేటప్పుడు వాటి యొక్క ప్రామాణికాలు అలాగే ఎక్స్పైరీ డేట్ ను చూసి విత్తనాలు తీసుకోవాలని అని సూచించారు. విత్తనాలు విత్తన కొనుగోలు కేంద్రం నందు కొనుగోలు చేసిన తర్వాత వారు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించినటువంటి రసీదును మరియు విత్తనాలకు సంబంధించిన సంచులను వారితో పాటు పంట మొత్తం సాగు చేసేంతవరకు ఉంచుకోవాల్సిందిగా రైతులకు విజ్ఞప్తి చేశారు . అలాగే బహిరంగంగా ఒకవేళ ఎవరైనా విడి విత్తనాలు అమ్మినట్లు తెలియజేస్తే వారిపై విత్తన మరియు రసాయనిక చట్టం ఆదేశానుసారం వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేయడం జరిగింది.

# ఎక్మో పెట్టి విమానంలో తీసుకొచ్చి చికిత్స చేసిన కిమ్స్ కడల్స్ వైద్యులు





హైదరాబాద్,మేజర్ న్యూస్: ఆలౌట్ ఒక సీసా మొత్తం తాగేసిన 18 నెలల పాపను దేశంలోనే అత్యంత అరుదైన పద్ధతిలో..హైదరాబాద్ లోని కిమ్స్ కడల్స్ వైద్యులు ఛత్తీస్గఢ్ నుంచి విమానం లో తీసుకొచ్చి చికిత్స చేశారు. వైద్య బృందం ఆమెను మొదట రాయ్ పూర్ లోని ఆసుపత్రిలో ఎక్మోపై ఉంచి, తదుపరి చికిత్స కోసం హైదరాబాద్ కు విమానంలో తరలించారు. బాలికకు అరుదైన, అత్యంత సంక్లిష్టమైన చికిత్స అందించారు. అందు లో భాగంగా ఆమె ప్రాణాలను కాపాడటానికి గుండె, ఊపిరితిత్తులను బైపాస్ చేసేందుకు ఆమె మెడ దగ్గర కాన్యులాను అమర్చారు. మే 25 న ఛత్తీస్ ఘడ్ లోని భిలాయ్ ప్రాంతానికి చెందిన 18 నెలల పాప ప్రమాదవశాత్తు ఆలౌట్ సీసా మొత్తం తాగేసింది. ఆమె ఊపిరి అందక ఇబ్బంది పడుతుండటంతో తొలుత స్థానికంగా ఉన్న ఆస్పత్రికి, తర్వాత అక్కడినుంచి రాయ్పూర్ కు తీసుకెళ్లారు. ఆమెకు వెంటిలేటర్ అమర్చారు దాని సపోర్ట్ ఉన్నా ఆమె పరిస్థితి బాగుపడక పోగా, ఊపిరితిత్తులు మరింత పాడయ్యాయి. ఆమెకు సరిగా ఊపిరి అందలేదు. దాంతో రాయ్పూర్ ఆస్పత్రి వర్గాలు హైదరాబాద్ కొండాపూర్ లోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రిని సంప్రదించాయి.ఇక్కడి నుంచి ఇద్దరు ఇంటెన్సివిస్టులు, ఒక పెర్ఫ్యూజనిస్టు, ఒక కార్డియాక్ సర్జన్,ఐసీయూ నర్సు కలిసి రాయ్పూర్ కు విమానంలో వెళ్లారు. అక్కడ పరీక్షించిన తర్వాత పాపకు ఆలౌట్లోని హైడ్రోకార్బన్ల వల్ల కెమికల్ న్యూమోనైటిస్ అనే సమస్య తీవ్రంగా వచ్చిందని తెలిసింది. పాప శరీరానికి తగినంత ఆక్సిజన్ అందించడానికి వెంటిలేటర్ సరిపోకపోవడంతో, ఆమె కుడివైపు గుండె కూడా తీవ్రంగా దెబ్బతింటోంది.(సివియర్ రైట్ వెంట్రిక్యులర్ డిస్ఫంక్షన్ విత్ సివియర్ పల్మనరీ హైపర్టెన్షన్). దాంతో పాపకు ఎక్మో పెట్టి, ఆమె పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు.ఎక్మోను రెండు విధాలుగా అమరుస్తారు. సాధారణంగా,కుడి తొడ వెయిను తొలగించి, డీ-ఆక్సిజనేటెడ్ రక్తాన్ని తీసుకుంటారు, ఆపై ఎక్మో ద్వారా ఆక్సిజనేషన్ తర్వాత కుడి ఇంటర్నల్ జుగులర్ వెయిన్ ద్వారా ఊపిరితిత్తులను బైపాస్ చేస్తారు. గుండె కూడా దెబ్బతింటే, అంతర్గత జుగులర్ వెయిన్ నుంచి డీ-ఆక్సిజనేటెడ్ రక్తం తీసుకుని, దాన్ని ఎక్మో ద్వారా ఆక్సిజనేట్ చేస్తారు. మొత్తం శరీరానికి సరఫరా చేయడానికి అయోటా ఆర్క్ ద్వారా తిరిగి ప్రవేశపెడతారు. సాధారణంగా, ఫెమోరల్ వెయిన్ నుంచి రక్తం తీసుకుని, దాన్ని శుద్ధిచేసి ఫెమోరల్ ఆర్టెరీకి తిరిగి పంపుతారు. ఇది కొంత సులభం. అయితే, ఈ సందర్భంలో, పాప బరువు కేవలం 10 కిలోలు మాత్రమే ఉన్నందున, ఎక్మోను మెడ వద్ద అమర్చారు. ఇది ఊపిరితిత్తులు, గుండె రెండింటి నీ బైపాస్ చేస్తుంది. ఈ విధానం చాలా అరుదు. ఈ ప్రొసీజర్ తర్వాత పాపను తొలుత రోడ్డు మార్గంలో రాయ్పూర్ విమానాశ్రయానికి, అక్కడినుంచి ఎయిర్ అంబులెన్స్ ద్వారా బేగంపేట విమానాశ్రయానికి తరలించారు. అక్కడినుంచి కొండాపూర్లోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పాపను 9 రోజుల పాటు వీఏ-ఎక్మో మీద పెట్టాక పరిస్థితి మెరుగుపడింది. అప్పుడు మరో ఐదారు రోజులు వెంటిలేటర్ మీద

## దేశంలోనే అత్యంత అరుదైన, సవాలుతో కూడిన చికిత్సా పద్ధతి



ఉంచారు. అనంతరం హైఫ్లో, లోఫ్లో ఆక్సిజన్ పెట్టారు. ఈ మధ్యలో ఇన్ఫెక్షన్ రావడంతో యాంటీబయాటిక్స్ తో చికిత్స చేశారు. 18 రోజుల చికిత్స తర్వాత పాప పూర్తిగా కోలుకుంది. అన్నిరకాలుగా బాగుండటంతో గురువారం ఆమె ను డిశ్చార్జి చేశారు.వీఏ లేదీ వీవీ ఎక్మోపై పిల్లలను పెట్టి ఒక చోటు నుంచి మరో చోటుకు తరలించడం అత్యంత అరుదు. అందులోనూ ముఖ్యంగా మెడ వద్ద కాన్యులా పెట్టి తరలించడం భారతదేశంలోనే అత్యంత అరుదైనది. గడిచిన ఏడాది కాలంలో దేశవ్యాప్తంగా నమోదైన ఇలాంటి అతి కొద్ది కేసుల్లో ఇదొకటి. గుండె శస్త్రచికిత్సలు చేసిన తర్వాత పిల్లలకు ఎక్మో పెట్టడం కొంత సులభం. కానీ ఈ కేసులో మాత్రం పాపకు ఊపిరితిత్తులు ,గుండె కూడా కొంత దెబ్బతిన్నాయి. పాప వయసు బాగా తక్కువ. దాంతో మెడ వద్ద కాన్యులేషన్ ద్వారా ఎక్మో పెట్టడం, ఎలాంటి సమస్యలు లేకుండా రాయ్పూర్ నుంచి హైదరాబాద్ కు విమానం ద్వారా తరలించడం చాలా సంక్లిష్టమైనది, సవాళ్లతో కూడుకున్నది. ఇది మొత్తం వైద్యబృందానికి ఉన్న అసాధారణ నైపుణ్యం, కచ్చితత్వాలకు నిదర్శనం. ఈ సందర్భంగా కొండాపూర్ కిమ్స్ కడల్స్ ఆస్పత్రి పీడియాట్రిక్స్ విభాగం క్లినికల్ డైరెక్టర్, పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ విభాగాధిపతి డాక్టర్ పరాగ్ శంకర్రావు డెకాటే మాట్లాడుతూ, "బాలికకు ఇచ్చిన చికిత్స వల్ల ఆమె గుండె, ఊపిరితిత్తులకు తగినంత మద్దతు లభించింది. కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో ఉన్న అత్యాధునిక సదుపాయాలు, అత్యున్నత నైపుణ్యం కలిగిన వైద్యబృందం వల్ల మాత్రమే ఆమెను ఎక్మో పెట్టి రాయ్పూర్ నుంచి విమానంలో హైదరాబాద్ విజయవంతంగా తీసుకురాగలిగాం. అనుభవజ్ఞులైన కార్డియాక్, వాస్క్యులర్ సర్జన్లు ఉండటంతో రక్తనాళాల్లోకి కాన్యులేషన్ సరిగ్గా జరిగింది. ఇప్పటివరకు ఈ ఆస్పత్రిలో ఇలా మెడ ద్వారా కాన్యులేషన్ పెట్టి వీఏ-ఎక్మో పెట్టిన కేసులు ఆరు ఉన్నాయి. ఈ ఆస్పత్రిలో ఈ-పీసీఆర్ కూడా చేయగలరు. అంటే రోగిని ఎక్మో మీద పెట్టి, అదే సమయంలో కార్డియో రెస్పిరేటరీ మసాజ్ ఇవ్వగలరు. గడిచిన మూడేళ్ల లో మొత్తం 15 సార్లు ఎక్మో పెట్టాము. ఇది భారతదేశంలోనే ఊపిరితిత్తుల సమస్యలకు సంబంధించి అత్యంత ఎక్కువ సార్లు. మెరుగైన ఫలితాల కోసం రక్తనాళాలను కూడా పునరుద్ధరించగలం. కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో చాలా అందుబాటు ధరల్లోనే ఎక్మో సేవలు అందుతాయి. లిటిల్ వన్ అనే ఫౌండేషన్ ద్వారా పేద రోగులకు ఆర్థిక సాయం కూడా అందిస్తాం. ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా అన్ని రకాల రోగులకు అత్యున్నత స్థాయి చికిత్సలు అందుతాయనడానికి ఈ కేసు ఒక నిదర్శనం" అని ఆయన చెప్పారు. రాయ్పూర్ నుంచి పాపను తీసుకొచ్చిన బృందంలో పీఐసీయూ అధినేత డాక్టర్ పరాగ్ డెకాటే, పీడియాట్రిక్ ఇంటెన్సివిస్టులు డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ అవినాష్ రెడ్డి, కార్డియాక్ సర్జన్ డాక్టర్ సందీప్ జనార్ధన్, పెర్ఫ్యూజనిస్టు దయాకర్, మేల్ నర్సు దీపుమోనే, సర్జికల్ సిస్టర్ నాగశిరీష ఉన్నారు. ఇక్కడకు తీసుకొచ్చిన తర్వాత పాపకు కిమ్స్ కడల్స్ పీఐసీయూ బృందం, నర్సులు, ఇతర సిబ్బంది సాయంతో సమగ్ర చికిత్సలు అందినట్లు డాక్టర్ పరాగ్ డెకాటే వివరించారు. ఈ వైద్య నిపుణులందరి సమిష్టి కృషి వల్ల, ఐకాట్ సంస్థ అందించిన ఎయిర్ అంబులెన్స్ సేవల వల్ల, తల్లిదండ్రులు సహకారం వల్ల పాప పూర్తిగా కోలుకోగలిగింది.

# కౌంటింగ్ విధులు సమర్ధవంతంగా నిర్వర్తించాలి

**మొదటి పేజి తరువాయి :**సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. జిల్లాలో ఓట్ల లెక్కింపునకు మొత్తం 16 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. సెగ్మెంట్ల వారీగా ఓట్ల లెక్కింపు పక్కాగా జరిగేలా పర్యవేక్షణ ఉంటుందని, కౌంటింగ్ ఉదయం 8:00 గంటలకు ప్రారంభమవుతుందని, నిర్ణీత సమయానికి ఓట్ల లెక్కింపు ప్రారంభించాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఎన్నికల సంఘం నిబంధనలు పాటించాలని తెలిపారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఈవీఎంలలో ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తితే సంబంధిత నిపుణులు అందుబాటులో ఉండి సరి చేస్తారని తెలిపారు.ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా అన్ని సెగ్మెంట్లలో ఓట్ల లెక్కింపుకు ప్రతి హాల్ లో 14 టేబుళ్ల చొప్పున ఏర్పాటు చేస్తున్నామని, రౌండ్ల వారీగా కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. ప్రతి టేబుల్ కు ఒక మైక్రో అబ్జర్వర్, కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ ఉంటారని ఆయన వివరించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పారదర్శకంగా కౌంటింగ్ జరగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర చాలా కీలకమైనదని, మైక్రో అబ్జర్వర్లు రౌండ్ వారీగా ప్రతి రిపోర్ట్ ను ఎన్నికల అబ్జర్వర్లకు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియలో ఏ సమస్య ఉన్న ఏఆర్ఓ కు తెలుపాలని సూచించారు. కౌంటింగ్ హాల్లోకి మొబైల్ ఫోన్లు అనుమతించబడవు అని స్పష్టం చేశారు. కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి అన్ని విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. నిబంధనలను పాటిస్తూ, పూర్తి పారదర్శకంగా నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. కౌంటింగ్ హాల్ లో ఉండే ఏర్పాట్లు, కౌంటింగ్ ప్రక్రియలో పాటించాల్సిన ఆయా విషయాలపై రోనాల్డ్ రోస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎలక్ట్రానిక్ మెషిన్ కౌంటింగ్ కి సంబంధించిన సందేహాలను నివృత్తి చేశారు.హైదరాబాద్ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి ఈ సందర్భంగా వీవీ ప్యాట్ స్లిప్పుల కౌంటింగ్, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కు సంబంధించిన ఆయా ప్రక్రియను ఆయన వివరించారు. కౌంటింగ్ సిబ్బంది ప్రతి ఒక్కరు జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్, సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జాయింట్ సిఈఓ, అడిషనల్ కమిషనర్ (యుబిడి) జిల్లా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి సునంద రాణి, ఏఆర్ఓ లు, మైక్రో అబ్జర్వర్లు, కౌంటింగ్ సూపర్వైజర్ లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

**మొదటి పేజి తరువాయి :**వాసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి, తమ సమస్యలని విన్నావించుకోవడం జరిగింది. దానికి సానుకూలంగా స్పందించిన కే. ఎస్.ఆర్ తగు పరిష్కారం చూపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసాల వెంకటేష్, దశరథ్, భిక్షపతి, అరుణ, సావిత్రి, వనజ, సన్ని లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హనుమాన్ జయంతి వేడుకలకు కె.యం ప్రతాప్‌కు ఆహ్వానం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : శ్రీ హనుమాన్ భక్తమండలి సభ్యులు శనివారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె. యం ప్రతాప్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ జూన్ 1వ తారీకున శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో తమ ఆధ్వర్యంలో నిర్వహించబోయే శ్రీ హనుమాన్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేయాలని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె. యం ప్రతాప్ ని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ భక్తమండలి సభ్యులు జిట్టా రామేశ్వర్ రెడ్డి, ఉల్ఫీ వెంకటేష్, ఊరడి మల్లికార్జున్, జిట్టా బల్వంత్ రెడ్డి, అంజి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురం, గోకుల్ నగర్ లోని ఓ ఇంట్లో షార్ట్‌సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్, వెంకటారం డివిజన్ గోకుల్ నగర్లో నివాసం ఉంటున్న ప్రవీణ్ ప్రయివేట్ ఉద్యోగి ఇంట్లో ఇంటి నంబర్ 1-20-193, లో శనివారం 1-20 గంటలు ఉదయం షాట్ సర్క్యూట్ తో ప్రమాదం జరిగిందని ఆల్వాల్ పి. ఎస్ కు ఇచ్చిన పిర్యాదులో యజమాని ప్రవీణ్ పేర్కొన్నారు.తన ఇంట్లోని ఓ బెడ్ రూమ్ లో షాట్ సర్క్యూట్ జరుగడం తో మంటలు లేచాయని ఆ మంటలు అతివేగంగా వ్యాపించడం తో మా దంపతుల ఎడ్యుకేషనల్ సర్టిఫికెట్స్,చెక్కతో చేసిన ఆల్మరాలు, దుస్తులు కాలి పోయాయాన్ని,దీనితో పాటు 3.80లక్షల నగదు 30గ్రాముల బంగారం కూడా కాలిపోయిందని తాను పి. ఎస్. కు ఇచ్చిన పిర్యాదులో తెలిపారు. వీటితో పాటు 4 పాస్పోట్, లాండ్ డాక్యుమెంట్, ఇంకా ఎల్. ఐ. సి. బాండ్లు , ఐసీఐ సి. ఐ., పత్రాలు కాళిపోయాయని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న 135, డివిజన్ కార్పొరేటర్ సభితా అనిల్ కిషోర్, సంఘటనా స్థలికి వెళ్లి జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకొని, వారికి సానుభూతి ప్రకటించారు. కార్యక్రమంలో వారి వెంట బి. ఆర్. ఎస్. నాయకులు ప్రకాష్ గౌడ్, విజయ్ శంకర్, రాజు, జనార్ధన్, కలసి పరామర్శించిన వారిలో ఉన్నారు.

# ‘చౌడూరి’ ఆణిముత్యాలతో వికాసం



ముషీరాబాద్,మేజర్న్యూ : చౌడూరి నరసింహారావు రచించిన ‘ఆణిముత్యాలు’వ్యక్తిత్వ వికాసాన్ని అందిస్తున్నాయి. ముఖ్యంగా యువతకు తమ లక్ష్యసాధనకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. కవి తన వ్యక్తిగత జీవితంలో అనుభవాలను క్లుప్తీకరించి,సాంద్రీకరించి 4 పాదాల్లో సత్యాలను చెప్పిన తీరు గొప్పగా ఉంది. వ్యక్తిగత జీవితంలో క్రమశిక్షణ,సాధించిన విజయాలు,కుటుంబజీవితం,సామాజిక జీవితం చౌడూరి న రసింహారావు రచనలో ప్రతిఫలిస్తుంది. ఆధునిక సమాజంలో పద్యాలు,శ్లోకాలు అర్థంకాని సందర్భంలో సూటిగా తెలుగులో వాడుకభాషలో జీవిత సత్యాలను కవి తెలిపిన తీరు విస్మయపరుస్తుంది. సుమారు 410 ఆణిముత్యాలు ఈ పుస్తకంలో ఉన్నాయి. ప్రతి ఆణిముత్యం విలువైనదే.90శాతం వ్యక్తిత్వ వికాసాన్ని తెలిపే ఆణిముత్యాలు ఉన్నాయి.ఒడి బడి గుడి త్రివేణి సంగమాలు..సమాజ పురోగమనానికి దోహదపడే ముఖ్యసాధనాలు/అనుకోకుండా నీకు లభించేది కాదు గెలుపు..అలవాటుగా దాన్ని మార్చుకుంటే నీ జీవితానికి అది కొత్త మలుపు...ఇలా వీరి కవిత్వం ఉంది.వ్యక్తిత్వ వికాసంతో సమాజ ఉన్నతి వీరి ఆణిముత్యాల కవితాత్మ!

# ప్రియకాలనీలో షార్ట్ సర్క్యూట్‌తో భవనానికి స్వల్ప అగ్ని ప్రమాదం

సిటీబ్యూరో,మేజర్న్యూస్: గుడిమల్కాపూర్‌లోని ప్రియ కాలనీలోగల ఓ మూడు అంతస్థుల భవనంలో ఆకస్మాత్తుగా ఏ.సి.లో షార్ట్ సర్క్యూట్‌వల్ల శనివారం ఉదయం 6.00నుంచి 7.00 గంటల సమయంలో ఆకస్మాత్తుగా దట్టమైన పొగలు రావడంతో, వెంటనే అపార్టుమెంట్ యాజమానులు అప్రమత్తంఅయి, స్థానిక పోలీసులకు తగిన సమాచారం ఇవ్వడంతో, స్థానిక పోలీసులు అగ్నిమాపక శాఖ అధికారులకు తగిన సమాచారం ఇవ్వడంతో వారు హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకుని, మంటలతోకూడి పొగను చల్లార్చడంతో భవనవాసులు ఊపిరిపీల్చుకున్నారు. సమాచారం తెలిసిన వెంటనే నాంపల్లి ఏమ్మెల్యే మాజీద్ హుస్సేన్,స్థానిక కార్పొరేటర్,బల్దియా మెహిదీపట్నం సర్కిల్-12 టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి. పగిడి కృష్ణామూర్తి,సెక్షన్ ఆఫీసర్ నర్సింగ్‌రావు సిబ్బందికూడ పాల్గొని,మంటలను అర్పడంలో తమ వంతు సహకారం అందించారు.



## అయోధ్యలోని శ్రీబాల రాముడిని దర్శించుకున్న సంఘ సేవకుడు రిధేష్ జాగిర్దార్ దంపతులు

సిటీబ్యూరో,మేజర్న్యూస్: అయోధ్యలోని శ్రీబాల రాముడి మందిరాన్ని నగరానికి చెందిన సంఘ సేవకుడు,లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ట్రస్టీ రిధేష్ జాగిర్దార్,ఆమె సతీమణి తోరల్ జాగిర్దార్‌లుకల్సి శ్రీబాల రాముడిని దర్శించుకుని,ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్యలో శ్రీరాముడి మందిర నిర్మాణంకోసం నాడు ఎంతో మంది సాధు,సంతులు,హిందూవులు తమ ప్రాణాలనుసైతం త్యాగం చేశారని,వారి త్యాగాలను గుర్తించి, భారత ప్రధాని నరేంద్ర మోడి అయోధ్యలో శ్రీబాల రాముడి ఆలయాన్ని ఎంతో అద్భుతంగా నిర్మించడంలో ఎంతో కృషి చేయడం అభినందనీయమన్నారు.



## ఈనెల 30 నుంచి జూన్ 1వ తేదీ వరకు హైదరాబాద్ హైటెక్స్‌లో ఫార్మాలిటికా ఎక్స్‌పో

హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలోని ప్రముఖ ఫార్మాస్యూటికల్ హబ్ హైదరాబాద్లోని హైటెక్స్లో ఈనెల 30 నుంచి జూన్ 1వ తేదీ వరకు హైదరాబాద్లోని హైటెక్స్లో ఫార్మాలిటికా ఎక్స్పో నిర్వహించనున్నట్లు ఇన్ఫార్మా మార్కెట్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ ముద్రాస్ తెలిపారు. ఈ ఎక్స్పోలో ఫార్మా మెషినరీ, ప్యాకేజింగ్, ల్యాబ్ ఎనలిటికల్, క్లీన్రూమ్, ఫార్మా ఇంగ్రిడియెంట్స్ విభాగాలలో తాజా ఆవిష్కరణలు, వ్యాపార అవకాశాలను ప్రదర్శించడానికి కీలకమైన వ్యాపార వేదిక ఇదన్నారు. పరిశ్రమల ప్రముఖులు, ఆవిష్కర్తలు, వాటాదారులను ఏకతాటిపైకి తీసుకువస్తుందన్నారు. పార్టిసిపెంట్లు నెట్వర్కింగ్లో నిమగ్నమై ఉంటారన్నారు. ఫార్మాస్యూటికల్ రంగాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్లడానికి ఇది ఎంతగానో ఉపకరించనుందని తెలిపారు. ఇది పదో ఎడిషన్ అన్నారు. ఈ ఫార్మాలిటికా 2024లో దేశవ్యాప్తంగా ఉన్న వెయ్యికి పైగా బ్రాండ్లను ప్రదర్శించే రెండు వందలకు పైగా ఎగ్జిబిటర్ల భాగస్వామ్యాన్ని అంచనా వేస్తున్నామని తెలిపారు. ఇందులో ష్నైడర్ ఎలక్ట్రిక్, ఇంటిగ్రేటెడ్ క్లీన్రూమ్ టెక్నాలజీ, నికోమాక్ తైకిషా క్లీన్ రూంసొల్, క్లీన్ రూంసెంట్, ఇన్స్టుమెంట్స్ కంపెనీ, అమీ పాలిమర్ తదితర ఉన్నాయన్నారు. ఈ ఈవెంట్ బీడీఎంఏఐ, ఎఫ్ఓపీఈ, తెలంగాణ లైఫ్ సైన్సెస్ తదితర అసోసియేషన్ల మద్దతును పొందిందన్నారు. వికసిత్ భారత్ ఆర్థిక బ్లూప్రింట్లోని ఔషధ, ఆరోగ్య సంరక్షణ రంగాల వృద్ధి విలువ ఆధారిత ఆవిష్కరణ, పరిశోధన, ప్రపంచ సరఫరా గొలుసుపై ఆధారపడి ఉంటుందన్నారు. నేషనల్ పాలసీ ఆన్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ అండ్ ఇన్నోవేషన్ ఇన్ ఫార్మా మెడ్టెక్ సెక్టార్, ఆయుష్మాన్ భారత్ ప్రోగ్రామ్ వంటి కార్యక్రమాలు పరిశోధన సామర్థ్యాలను మెరుగుపరచడానికి, ఆరోగ్య సంరక్షణ యాక్సెస్ను విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఔషధాలపై ప్రభుత్వ వ్యయం గణనీయంగా పెరిగిందన్నారు. ఈ ఏడాది మధ్యంతర బడ్జెట్లో రూ. 90,658.63 కోట్లకు చేరుకోవడం, గతంతో పోలిస్తే 12.6 శాతం పెరుగుదల, రూ. ఎఫ్వై25లో బల్క్ డ్రగ్ పార్క్లను ప్రోత్సహించడానికి 1,000 కోట్లు కేటాయించడం నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. 2047 నాటికి యూఎస్ 450 బిలియన్ల డాలర్లకు చేరుకోవాలనే లక్ష్యంతో ఉందన్నారు. పరిశ్రమ ఆర్థిక వృద్ధికి, ఉపాధి అవకాశాలకు ఆజ్యం పోస్తుందన్నారు. ఆర్ డీ ప్రక్రియలను విప్లవాత్మకంగా మార్చడానికి డేటా అనలిటిక్స్, ఏఐ/ఎంఎల్ వంటి డిజిటల్ టెక్నాలజీలను ఉపయోగించుకుంటుందని తెలిపారు.

## షాహిద్ వీర్ అర్జున్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించిన ఖటిక్ సమాజ్ రాష్ట్రీయ ఏక్తా మంచ్ అధ్యక్షులు దేవ్‌రాజ్ సింగ్



సిటీబ్యూరో,మేజర్న్యూస్: షాహిద్ వీర్ అర్జున్ వర్ధంతిని పురస్కరించుకుని బలిదాన్ దినోత్సవంలో భాగంగా ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర ఖటిక్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు దేవ్‌రాజ్‌సింగ్ ప్రత్యేకంగా షాహిద్ అర్జున్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి, దేశ రక్షణలో అర్జున్ సింగ్ అందించిన సేవల గురించి శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో లఖన్‌సింగ్,దేవంద్ర కుమార్ రామ్ సింగ్,టేకేదార్ తదితరులు పాల్గొని అర్జున్‌సింగ్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు.

## సైదాబాద్ ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఆరోగ్యం-పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్న్యూస్: మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ,నాంపల్లి కోర్టు,హైదరాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం సైదాబాద్‌లోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో ప్రత్యేకంగా ఆరోగ్యం-పరిశుభ్రతమీద ప్రత్యేక అవగాహన కార్యక్ర మం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమానికి హోమ్ సూపరింటెండెంట్ నాగేశ్వం రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి,టీచర్ సుజాత, ఉమేష్ లు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొ న్నారు.

## మానసగీతం ‘తులసీ’ తీర్థం ..అక్షర కౌముది.. తులసీ వెంకట రమణాచార్యులు

ముషీరాబాద్,మేజర్న్యూస్ : తులసీ వెంకట రమణాచార్యులు వెలువరించిన కవిత్వం ‘మానసగీతం’.ఇది తులసీ తీర్థమే!తల్లిదండ్రులు తులసీ ఆండాలమ్మ,శేషాచార్యులకు ఈ పుస్తకాన్ని కవి అంకితమిచ్చాడు. 51కవితల పుస్తకం ఇది. ఇల దేవత మాతృమూర్తియే(పే24)అని అమ్మపై ప్రేమను చాటుకున్నాడు కవి.తమ జీవితాన్ని శ్రమకే అంకితం చేసిన ధన్యజీవులు శ్రామికలు(పే32),ఈతి బాధలు తీరి ఇంటి ఇలవేల్పు దేవతగా ఏడుపాయల దుర్గమ్మ రక్షయే మాకు(పే47),ధర్మనిలయమే కాని ధర్మ సత్రం కాదు ,కారాదు నా ,దేశం (పే51)అని దేశభక్తిని చాటుడు కవి.అంతర్జాలం ఇది అంతుచిక్కని మాయాజాలం(పే63)..నెట్ పై కవిత్వం అందించాడు.వెలుగు జిలుగుల విధాత కూలీ అంటాడు కవి. గుంపుల మాధవరం కు చెందిన కవి తులసి వెంకట రమణాచార్యులు.ఆనంద్ బాగ్ మల్కాజ్‌గిరిలో అర్చకునిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు ఈ కవి. అక్షర కౌముది...తులసి వెంకట రమణ చార్యులు!

### కవితాప్రపంచంలో దూసుకువచ్చిన వేగుచుక్క విశ్వనాధుల పుష్పగిరి

## విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ 7వ వార్షికోత్సవం నేడు..



ముషీరాబాద్,మేజర్న్యూస్ : కేవలం సానుకూల దృక్పథంతో రాసే కవిత్వాన్ని ముఖ్యంగా యువత అంతగా రుచించదు.అన్యాయాలు, ఆక్రందనలు, ఆక లి కేకలు విన్పిస్తుంటే వారి మనసు ఊరికే ఉండలేదు. ఉద్యమబాట పడుతుంది. సమా జాభ్యుదయానికి ఓ అడుగు ముందుకు పడుతుంది. కొంతమంది యువకులు భావన నవజీవన బృందావన నిర్మాతల్లా ముందుయుగపు దూతల్లా సామాజిక వాతావరణంలోకి వేగుచుక్కలై దూసుకువస్తారు. తెలంగాణ ఉద్యమసమయంలో తెలంగాణలో కవిత్వం,పాట ప్రజల్ని ఉరికించింది. ఊపేసింది. స్తబ్దుగా ఉన్న అక్షరాన్ని అగ్నిపర్వతం చేస్తున్న దిగ ంబర కవితాప్రక్రియలో కవిగా నెట్‌జెన్లలో పేరుతెచ్చుకుంటున్న యువకుడు విశ్వనాధుల పుష్పగిరి.సమాజాన్ని సమాజ పోకడల్ని ప్రాపంచిక దృక్పథంతో సామాజిక విప్లవాన్ని, సాహిత్యాన్ని పలవరించే పుష్పగిరి చాలా తక్కువ కాలంలోనే సాహితీప్రపంచంలో తనదైన ముద్రవేసుకున్నాడు. శాశ్వతంగా నిలిచి వెలిగే కవిత్వాన్ని అందించాడు.నరమాంస భక్షణ 2012,కైవారం -2013కవితాసంకలనాలను వెలువరించాడు. గరిమనాభి పుస్తకం రాబోతుంది. 2017లో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించాడు. విస్తృతంగా విశ్వక ర్మ సంస్కృతి సంప్రదాయాలను జాతీయస్థాయిలో ప్రచారం చేస్తున్నాడు.ప్రతియేటా విశ్వకర్మ లె జండరీ అవార్డులను ఇస్తూ విశ్వకర్మ సమాజంలోని ప్రతిభావంతులను గుర్తించి సమాజానికి పరిచయం చేస్తున్నాడు. నేడు 26మే- ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సాయంత్రం 5గం.లకు పురస్కారాల కార్యక్రమాన్ని పుష్పగిరి నిర్వహిస్తున్నాడు.

## మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్‌జీని సత్కరించిన లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ప్రతినిధులు



అబిడ్స్ జోన్,మేజర్న్యూస్: మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్‌జీ నగరానికి విచ్చేసిన సందర్భంగా శనివారం లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ఛైర్మన్ జసమత్ పటేల్,ట్రస్టీ తరుణ్ మెహతా,ముఖేష్ జైన్ చౌహాన్, శ్రీరాంరెడ్డి, బి.జె.పి.ఉపాధ్యక్షులు రాహుల్‌జీ కొఠారిలు మర్యాద పూర్వకంగా సి.ఎం. మోహన్ యాదవ్‌జీనికల్సి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు.

## నేడు పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్యుత్ తీగల కు అడ్డుగా వస్తున్న చెట్టకొమ్మను తొలగించే కార్యక్రమంలో భాగంగా నేడు ఉదయం 11 గంటల నుండి 12:30 గంటల వరకు 33/11కేవీ ఆలీప్ ఎస్ఎస్ నుండి వెలువడే 1.11కేవీ ఆలీప్ ఓహెచ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 03.00 నుండి 04.30 వరకు 33/11కేవీ అలీప్ ఎస్ఎస్ నుండి వెలువడే 11కేవీ అలీప్ కేబుల్ ఫీడర్ పరిధిలోని ఆలీప్ మొత్తం పారిశ్రామిక ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, ఇందుకు ప్రజల సహకరించాలని ప్రగతి నగర్ ఏఈ డి. సమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

చిన్న రైతుల ధన్యం ముందుగా కొనుగోలు చేయాలి.
తూకం వేసిన ధాన్యం ను వెంటనే మిల్లులకు తరలించాలి.
ఆర్డీవోలు తాసిల్దార్లతో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు టెలి కాన్ఫరెన్స్.



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు జిల్లాలోని ఆర్డిఓ లను తాసిల్దార్లను ఆదేశించారు. శనివారం జిల్లాలోని రెవిన్యూ అదనపు కలెక్టర్ మాధురి , జిల్లా అధికారులు ,రెవెన్యూ అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం కొనుగోలు ధరణి అప్లికేషన్ల పరిష్కారం, ప్రజావాణి దరఖాస్తుల క్లియరెన్స్ తదితర అంశాలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆమె మాట్లాడారు. తాసిల్దారులు తమ వద్ద ధరణి అప్లికేషన్లు పెండింగ్లో లేకుండా చూడాలని ధరణి అప్లికేషన్లను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆన్లైన్లో వాటి పరిష్కారం వివరాలు నమోదు చేయాలని అవసరమైతే ఆయా శాఖల అధికారులు సంప్రదించాలని సూచించారు కోర్టు కేసులు పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు . ప్రజావాణి కార్యక్రమ దరఖాస్తులు ఆన్లైన్ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. దరఖాస్తులు ఉంటే సంబంధిత అధికారులు , ఈడియం సమన్వయంతో పరిష్కరించాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు . నిర్దిష్ట గడువులోగా జిల్లాలో ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు ఈ కేంద్రంలో కూడా 60 70 మంది రైతులు ఒకేసారి వచ్చే పరిస్థితి తీసుకురావద్దని అధికారులను ఆదేశించారు మిల్లుల వద్ద లారీలు వెంట వెంటనే ఖాళీ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి కొనుగోలు కేంద్రాలలో రైస్ మిల్లర్ల వద్ద డాటా ఎంట్రీ ఆన్లైన్ ప్రక్రియ వెంట వెంటనే పూర్తి చేసి రైతులకు బిల్లు అందించే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# రైతును నిండా ముంచిన దళారులు



మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం జారీ చేస్తున్న ఆదేశాలను, ఆ దేశిస్తున్న హెచ్చరికలను బేఖాతరు చేస్తూ దళారులు రైతులను నిండా ముంచేస్తున్నారు. వివరాలలోకి వెళితే మండల కేంద్రము లోని వ్యవసాయ మార్కెట్ లో పీ ఏ సి ఎస్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలులో భారీ గోల్ మాల్ జరిగింది. మండల కేంద్రానికి చెందిన రైతు గొల్ల మహేష్ తండ్రి బాలయ్య వడ్ల సంచులు 47 కు బదులు ట్రక్ షీట్లో 34 సంచులే నమోదు కావడంతో బాధితుడు లబో దిబో అంటూ గుండెలు బాదుకుంటూ కన్నీరు కారుస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా 13 సంచులు గోల్మాల్ జరిగిందినీ శనివారం రోజున విలేఖరులకు తెలిపారు. సుమారుగా 5 కింటల్లు 20 కిలోలు తక్కువ వచ్చినయని రైతు పిఎసిఎస్ చైర్మన్ ను కలవడం జరిగిందన్నారు. ఇప్పటికే 40 కిలోల సంచికి తాలు తరుగు పేరుతో సంచి ఒక్కంటికి రెండు కిలోలు కట్ చేస్తున్నారని పలువురు రైతులు ఆరోపించారు. రైతులను మోసం చేస్తే , తాలు తరుగు పేరుతో కట్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి,మంత్రులు, జిల్లా అధికారులు వేదికలపైన , ప్రసార మాధ్యమాలలో చెప్పడమేకాని ఎక్కడా అమలుకు నోచుకోవడనీ లేదంటూ పలువురు మండి పడుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి దళారుల చేతిలో మోసపోకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మోసపోయిన రైతుకు న్యాయం చేయాలనే డిమాండ్లు వెలువడుతున్నాయి.

# రైతులు విత్తనాలు కొనుగోలులో తిసుకోవలసిన జాగ్రత్తలు


## గురించి రైతులకు వీవరిస్తున్న ఏవో అభినాష్ వర్మ



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ తరపున శనివారం నాడు మండలంలోని రాయికోడ్ మండలం లోని జంబిగి ,అల్లాపూర్,మామిడిపల్లి, మోరడ్గ మరియు ఎంకేపల్లి గ్రామాల్లో విత్తన కొనుగోలు లో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు అనే అంశం పై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింద ఇట్టి అవగాహన సదస్సులో భాగంగా చర్చించిన అంశాలు లుజుగా ఉన్న సంచులలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదు రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుండి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలి విత్తన ప్యాకెట్ మరియు బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలి వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి అని సూచించడం జరిగింది ఈయొక్క కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి అభినాష్ వర్మ ఏవోలు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు

# చేసే పనుల్లో నాణ్యత ఉండాలి

## జిల్లా కలెక్టర్ మను చౌదరి



కొండపాక మేజర్ న్యూస్ :. పాఠశాలలో చేస్తున్న పనులను నాణ్యతతో చేయాలని అమ్మ కమిటీ ఏజెన్సీకి జిల్లా కలెక్టర్ మన చౌదరి ఆదేశించారు శనివారం మండల పరిధిలో బందారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను పురోగతిని ఆయన తనకి చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు మంజూరైన విద్యుదీకరణ పనులు చిన్న పెద్ద రిపేర్ టాయిలెట్స్ బ్యాటరీ టాప్స్ వంటివి వాటర్ పంపు మొదలైన పనులను తనిఖీ చేశారు పనులను నాణ్యత తో చేయాలని అన్నారు ఏమైనా అదనపు పనులు అవసరం ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు వచ్చే విద్యా సంవత్సరం పూన ప్రారంభం రోజు వరకు అన్ని పనులు పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని అధికారులు ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి పంచాయతీ రాజ్ డిఇ ఏ ఈ తిరుపతిరెడ్డి ఎంపీడీవో మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి సీవో రామస్వామి ప్రధానోపాధ్యాయులు రామచంద్రం రఘునందన్ ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులుగా మన్నె సాయి ముదిరాజ్

## నియామక పత్రాన్ని అందించిన జిల్లా అధ్యక్షులు




తూప్రాన్ మేజర్ న్యూస్ : మెదక్ భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో జర్గిన యువమోర్చా సమావేశంలో శనివారం మెదక్ జిల్లా బిజీ వై ఎం అధ్యక్షుడు సతీష్ పటేల్ మరియు తూప్రాన్ మున్సిపాల్ అధ్యక్షుడు భూమన్న జానకిరామ్ గౌడ్ ఆద్వర్యం లో తూప్రాన్ మున్సిపల్ కి చెందిన మన్నె సాయి ముదిరాజ్ ను బి జెవైఎం భారతీయ జనతా యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది .. అనంతరం నూతనంగా ఎన్నికైన సాయి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బీజేవైఎం జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రంలో జిల్లా ఉపాధ్యక్షులు రాహుల్ ,మండల్ ప్రధానకార్యదర్శి సాయి ,తూప్రాన్ సోషల్ మీడియా కన్వీనర్ వినయరాజ్ ,వి.చంద్రశేఖర్ ,పి.వంశీ పాల్గొన్నారు

# పంటల సాగు పై రైతులకు అవగాహన సదస్సు



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని గుగ్గిళ్ళ, నర్సింహులపల్లి, బెజ్జంకి, కల్లేపెల్లి, తలారివాని పల్లి గ్రామాలలో రైతులకు పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై శనివారం ఆయా క్లస్టర్ ఏఈవో లు రచన ,రేణుక ,సాంబ శంకర్,మౌనిక,భరత్ కుమార్ లు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి రైతులకు పలు సూచనలు చేసినట్లు మండల వ్యవసాధికారి సంతోష్ తెలిపారు. పొలంలోని వరి కోయల్ని కాల్చకూడదని ఆలా చేస్తే మేలు చేసే జీవులు నశిస్తాయన్నారు,దుక్కులను వేసవిలోనే దున్నిపెట్టుకోవడం వల్ల మోగిపోరుగు ఉధృతిని అరికట్టవచ్చని,నకిలీ విత్తనాల బారిన పడకుండా విత్తన కొనుగోలులో రైతులు జాగ్రత్తలు పాటించాలని విడిగా అమ్మే విత్తనాలు కొనకుండా లైసెన్స్ కలిగిన ఎరువుల దుకాణాలలో విత్తనాలు కొనుగోలు చేసి వాటి బిల్లులు,లేబుల్ ప్యాక్ పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని రైతులకు సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే సురేష్ కుమార్ శెట్కర్ ను ఎంపీగా గెలిపిస్తాయి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎసయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్ ను ఎంపీగా గెలిపిస్తాయి అని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎసయ్య ధీమా వ్యక్తం చేశారు అయన శనివారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల పథకాలను ప్రజలకు ఐదు పథకాలు నెరవేర్చడం జరిగిందని తెలిపారు అందుకని ప్రజలు గుర్తించి పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ సురేష్ కుమార్ శెట్కర్ ఎంపీగా భారీ మెజార్టీతో గెలుపు ఖాయం అని మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎసయ్య తెలిపారు.